విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 23 సెప్టెంబరు, 2025 4 పేజీలు

అన్నదాతలను ఆదుకోండి: వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : గత రబీ సీజన్‌లో ధాన్యం సేకరించిన 24 గంటలలో హమాలీ కూలీలతో సహా చెల్లించి అన్నదాతలను ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వరి రైతులను ఆదుకునేలా ఆదేశించాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. ధాన్యానికి గిట్టుబాటు దక్కక నష్ట పోతున్న కోవూరు నియోజకవర్గ రైతులు ఎదుర్కొంటున్న సమస్యను ఆమె శాసనసభలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. సిఎం చంద్రబాబు నాయుడు ముందు చూపు కారణంగా రాష్టంలో జలాశయాలు కళ కళ లాడుతున్నాయన్నారు. కోవూరు నియోజకవర్గ రైతాంగానికి వరి పంటే ఆధారమన్నారు. పుష్కలంగా నీటి వసతి వున్న కారణంగా రైతులు వరి పంట వేశారని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు చొరవ తీసుకొని వరి పంటకు గిట్టుబాటు ధర కల్పించేలా ప్రభుత్వం ఆదేశించాలని కోరారు. కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలిచిన రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలవాలని కోవూరు నియోజకవర్గ అన్నదాతల సమస్యను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి శాసనసభలో ప్రస్తావించారు.

అర్జీలకు తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, జాయింట్ కలెక్టర్ ఎం. వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారి విజయకుమార్, జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి మోహన్ రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. స్వీకరించిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపుతూ తక్షణమే సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో ఆల సత్వం వహించరాదని ఆయన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం 524 అర్జీలు రాగా అందులో అత్యధికంగా రెవిన్యూ శాఖకు సంబంధించి 180, పోలీస్ శాఖకు సంబంధించి 120, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 46, నగరపాలక సంస్థకు సంబంధించి46, మరియు సర్వేనెంబర్ రికార్డుకు సంబంధించి 37 దరఖాస్తులు రాగా వివిధ శాఖలకు సంబంధించి మిగిలినవి ఉన్నాయి. తొలుత జిల్లా కలెక్టర్ ప్రజా ఫిర్యాదులకు వస్తున్న అర్జీ దారులుకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. అర్జీల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు.

బుర్రాను కలిసిన కట్టా

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: కందుకూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుర్రా మధు సూదన్ యాదవ్ ను

2

రోడ్డు కోసం మున్సిపాలిటీ ఎదుట ధర్నా

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు తొమ్మిదవ వార్డు పరిధి అయినటువంటి అనంత యేని ఎస్టీలు రోడ్డు లేదంటూ మున్సిపాలిటీ ఎదుట ధర్నా కి దిగారు. అనంత యేని నివాసులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుంచి మాకు కనీసం నడిచేందుకు దారి సరిగా లేక చుట్టూ చెట్లు,గుంతల మయంతో ఉంటూ,వర్షం వస్తే అసలు నడవడానికి కూడా వీలులేని పరిస్థితి అని, సరిగా నడిచేందుకు కూడా దారి లేక మా పిల్లలకు చదువు చెప్పేందుకు టీచర్ రాలేని పరిస్థితి అని, ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్ కూడా వచ్చే సదుపాయం లేదని, ఎన్నో సంవత్సరాల నుంచి అధికారులు రోడ్డు వేస్తామంటూ కల్లబొల్లి మాటలు చెబుతూ రోజులు గడుపుతున్నారు. ఇటీవల కాలంలో ముందున్న మున్సిపల్ కమిషనర్ మీకు 12 లక్షలు గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేస్తామని చెప్పారే కానీ, ఇంతవరకు దాని ఆచూకే లేదని,ఎన్ని ప్రభుత్వాలు మారినా మా బ్రతుకులు ఇంతేనంటూ, మాకు ఎట్టికేలకు మున్సిపల్ కమిషనర్ రెండు రోజుల్లో టీచర్ లు,అంబులెన్స్ వచ్చేందుకు గాను కనీసం తాత్కాలిక రోడ్డును ఏర్పాటు చేసి, అతి తొందరగానే శాశ్వత రోడ్డును వేస్తామని హామీ ఇచ్చేంతవరకు ఈ ధర్నా కొనసాగిస్తామని వారు అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో అనంతయేని వాసులు, స్కూలు పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయం విజయం

సమన్వయంతో సాధించిన జాతీయ, రాష్ట్ర అవార్డు

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ పరిపాలనా భవనంలో సోమవారం వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ యం. పృథ్వీరాజ్ రాష్ట్రపతి అవార్డు అందుకోవడం విశ్వవిద్యాలయానికి గర్వకారణమని ఆయన తెలిపారు. ఈ అవార్డును పృథ్వీరాజ్ ఈ నెల 29వ తేదీన ఢిల్లీలోని రాష్ట్రపతి భవనంలో గౌరవ రాష్ట్రపతి చేతుల మీదుగా స్వీకరించనున్నారు. వైస్ ఛాన్సలర్ తెలిపారు, గత మూడు సంవత్సరాలుగా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వరుసగా రాష్ట్రపతి అవార్డులు లభించడం విశేషం. 2020%-%21లో చుక్కల పార్ధసారధి, 2021 - 22లో సాత్విక, 2022-23లో పృథ్వీరాజ్ రాష్ట్రపతి అవార్డులు పొందారు. అలాగే, రాష్ట్ర స్థాయిలో బెస్ట్ టీచర్ అవార్డులు కూడా విశ్వవిద్యాలయానికి లభించాయని ఆయన తెలిపారు. 2022లో ఆచార్య సిహెచ్ విజయ, 2024లో డాక్టర్ కె.వి. ప్రభాకర్, 2025లో ఆచార్య సుజా ఎస్. నాయర్ ఈ అవార్డులు పొందారు. వైస్ ఛాన్సలర్ ప్రత్యేకంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ అల్లం ఉదయశంకర్ ను అభినందించారు. ఆయన కృషి, మార్గదర్శకత వల్లే విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రతిష్ఠాత్మక అవార్డులు పొందుతున్నారని తెలిపారు. ఆచార్య అల్లం శ్రీనివాసరావు అన్నారు, విశ్వవిద్యాలయం పొందుతున్న అవార్డులు కేవలం వ్యక్తిగత కృషి ఫలితం మాత్రమే కాక, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది మధ్య సమన్వయం ఫలితమని, ఎన్ఎస్ఎస్ విభాగం ద్వారా సమాజ సేవలో నిరంతర ప్రేరణను ఇవ్వడం విశ్వవిద్యాలయానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. వీటితో పాటు ఆయన వివరించారు: రాష్ట్రపతి అవార్డు వంటి ప్రతిష్టాత్మక అవార్డులు, విద్యార్థుల స్వతంత్రత, సృజనాత్మకత మరియు సమూహ సహకారంను స్పష్టంగా చూపిస్తున్నాయని. అవార్డులు ద్వారా విశ్వవిద్యాలయం శిక్షణా విధానాలు, విద్యార్థుల సామాజిక చైతన్యం, అధ్యాపకుల నైపుణ్యం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నాయని. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా, విద్యా, పరిశోధనా కార్యక్రమాలను విస్తరిస్తూ, విశ్వవిద్యాలయం నైపుణ్యం, సృజనాత్మకత సామాజిక బాధ్యతా రంగంలో నాయకత్వం కొనసాగిస్తుందని. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత తెలిపారు, “విశ్వవిద్యాలయం సాధించిన విజయాలు విద్యార్థులు, అధ్యాపకుల కృషికి ప్రతిఫలమే కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ మాట్లాడుతూ, “విశ్వవిద్యాలయం తరపున విద్యార్థులు, అధ్యాపకులు పొందే అవార్డులు మనందరికీ గర్వకారణం. ఇలాంటి విజయాలు మరిన్ని విద్యార్థులను సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడానికి ప్రేరేపిస్తాయి” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ యస్ బి సాయినాథ్, డాక్టర్ శంకర్ ,డాక్టర్ సుచరిత, పి ఆర్ ఓ డాక్టర్ నీల మణికంఠ మరియు విశ్వవిద్యాలయ అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొనారు.

జిల్లాలో మొట్టమొదటి పీజిఆర్ఎస్ అర్జీని స్వీకరించిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : తన కుమారుడు ఇంటి నుంచి గెంటి వేశాడు న్యాయం చేయాలని తక్షణం న్యాయం చేస్తామని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం కావలి కి చెందిన రమా జ్యోతి అనే వృద్ధురాలు నడవలేని స్థితిలో కింద కూర్చొని ఉండగా అటుగా వెళుతున్న కలెక్టర్ గమనించి నేరుగా ఆమె వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు ,జిల్లాలో మొట్టమొదటి అర్జీని ఆమె వద్ద నుండి స్వీకరించారు ఆమె పెద్ద కొడుకు తనను మధ్యపెట్టి నివసిస్తున్న ఇంటిని తన పేరు మీద

2లో

విశాలమైన రోడ్లు అభివృద్ధికి చిహ్నాలు

విశాలాంధ్ర-నెల్లూరు:: రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని గత కొన్ని ఏళ్లుగా పూడికలు తీయని బాంబే హైవే కి ఇరువైపులా ఉన్న డ్రైనేజ్ కాలువల్లో సిల్క్ క్లియరెన్స్ కార్యక్రమం చేపట్టామన్నారు బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి . ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ల ఆదేశాలతో

2

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - దగదర్తి : మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన మల్లి వెంకటేశ్వర్లు (44) రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. పోలీసుల కథనం మేరకు వెంకటేశ్వర్లు తన కుటుంబంతో కలిసి బోగోలు మండలం జువలదిన్నెలో నివసిస్తూ ఉన్నారని, ఇటీవల రేషన్ సరుకులు తీసుకునే నిమిత్తం శుక్రవారం స్వగ్రామమైన ఉప్పలపాడుకు వచ్చి తన తమ్ముడు వెంకటరమణ ఇంట్లో ఉన్నారని తెలిపారు. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున సుమారు 5 గంటల ప్రాంతంలో గ్రామ శివారు దక్షిణ వైపు రోడ్డుపై బహిర్భూమి కోసం వెళ్తుండగా, గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిందని, ఈ ప్రమాదంలో ఆయన కుడి చెవి పైభాగం తీవ్రంగా దెబ్బతినడంతో అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు. దగదర్తి ఎస్సై జంపాని కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నైట్ హాల్ట్ ఉన్న ఒక ఆర్టీసీ బస్సుపై అనుమానం వ్యక్తం కావడంతో డ్రైవర్‌ను విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పెరమాన దుర్ఘటన బాధిత కుటుంబాన్ని పరామర్శ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : పెరమాన దుర్ఘటన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ నాయకులు ఇందుకూరుపేట మండలం అరుంధతి వాడ చనిపోయిన చల్లగుంట్ల సీనయ్య, చల్లగుంట్ల లక్ష్మి వారి కుటుంబ సభ్యులకు పిల్లలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శానవాజ్,సిరాజ్ మాట్లాడుతూ సీనయ్య, లక్ష్మి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మకూర్ ప్రభుత్వ హాస్పిటల్ లో బంధువుల్ని పరామర్శించడానికి వెళ్లే సందర్భంలో సంఘం పెరమన వద్ద ఇసుక టిప్పర్ లారీ రాంగ్ రూట్లో వచ్చి కారును అతివేగంగా గుద్దడం వల్ల కారులో ఉన్న ఏడు మంది అక్కడికక్కడే దుర్మరణం చెందారు ఏడు మందిలో ఇందుకూరుపేట అరుంధతి వాడకు చెందిన సీనయ్య, లక్ష్మి అని దంపతులు ఉన్నారు వీరికి ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు తల్లిదండ్రులను కోల్పోయిన మా ఇద్దరు పిల్లలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి పిల్లలను చూస్తుంటే గుండెతరుక్కుపోతుంది పిల్లల భవిష్యత్తు దృశ్య ప్రభుత్వం వారికి 25 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి అదేవిధంగా ఈ ఘాతకానికి పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి వారి వద్ద నుండి ప్రతి కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మున్వర్, శేషయ్య, నరసయ్య చనిపోయిన వారి పిల్లలు చందు ప్రియ, విశ్వంత్ పాల్గొన్నారు.

బుర్రాను కలిసిన కట్టా

(మొదటి పేజి తరువాయి)జిల్లా రైతు వింగ్ వైస్ పెసిడెంట్ కట్టా హనుమంతురావు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు పదవి రావడానికి సహకరించిన మీకు ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు. పదవిని హోదాగా కాకుండా బాధ్యతగా తీసుకొని మీ నమ్మకాన్ని మేము నిలబెట్టుకొని కందుకూరు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసి వచ్చే ఎన్నికలలలో కందుకూరు లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే విధంగా పని చేస్తానని తెలిపారు.

జిల్లాలో మొట్టమొదటి పీజీఆర్ఎస్ అర్జీని స్వీకరించిన కలెక్టర్

(మొదటి పేజి తరువాయి) రాయించుకుని నన్ను ఇంటి నుంచి వెళ్ళగొట్టాడు. అని అనేక ఇబ్బందులు పడుతున్నాను. నిలువ నీడ లేకుండా చేశాడు అని.. అయ్యా నన్ను మభ్యపెట్టి రాయించుకున్న ఇంటి రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసి నాకు న్యాయం చేయాలని ,కలెక్టర్ కు మొరపెట్టుకుంది తక్షణమే స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులు పిలిచి ఆమెకు వెంటనే న్యాయం చేయాలని అధికారులను సూచించారు కలెక్టర్ స్వయంగా ఆమె వద్దకు వచ్చి అర్జీ తీసుకున్న విధానాన్ని అక్కడ వాళ్ళని అందరి హృదయాలని కలిచి వేసింది.

విశాలమైన రోడ్లు అభివృద్ధికి చిహ్నాలు

(మొదటి పేజి తరువాయి) బాంబే హైవే రోడ్డులోని ఆక్రమణలు తొలగింపు పనులను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బాంబే హైవే రోడ్డుకు ఇరువైపులా స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించుకుని సిల్ట్ క్లియరెన్స్ కు సహకరిస్తున్న వ్యాపారస్తులకు చైర్ పర్సన్ మూర్ల సుప్రజ మురళి ధన్యవాదాలు తెలిపారు. విశాలమైన రోడ్లు అభివృద్ధికి చిహ్నాలని ఆమె పేర్కొన్నారు.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిల సహకారంతో బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బెలూం మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ 2.0తో పేద, మధ్య తరగతి ప్రజలకు పండుగ: కేతంరెడ్డి వినోద్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పేద మధ్యతరగతి వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా అమలు చేస్తున్న జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశ వ్యాప్తంగా పండగ వాతావరణం నెలకొందని నెల్లూరు జిల్లా టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి అన్నారు. నేటి నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జీఎస్టీ 2.0 నేపథ్యంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశాలతో కేతంరెడ్డి వినోద్ రెడ్డి నగరంలోని ములుమూడి బస్టాండ్ సెంటర్లో స్థానిక ప్రజలకు, చిరు వ్యాపారులకు, దుకాణదారులకు అవగాహన కల్పించారు. జిఎస్టి తగ్గింపుతో కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రతి దుకాణానికి తిరుగుతూ ప్రజలను పలకరిస్తూ నిర్వహించిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.నేటి నుంచి దేశవ్యాప్తంగా జిఎస్టి బచత్ ఉత్సవాలు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. నవరాత్రుల ప్రారంభం రోజు నుంచే జిఎస్టి సంస్కరణలు అమల్లోకి తేవడం ఎన్డీఏ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. గతంలో ఉన్న పన్ను విధానం సంక్లిష్టంగా ఉండేదని, ఆ చిక్కుముడులను తొలగిస్తూ 2017 లో నాటి ఎన్డీఏ ప్రభుత్వం జిఎస్టి అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. తిరిగి 2025లో జీఎస్టీ లో సంస్కరణ చేస్తూ నాలుగు స్లాబులను రెండు స్లాబ్ లకు తగ్గించి సామాన్య, పేద ప్రజలకు ఎంతో ఊరట కలిగించారన్నారు. ప్రతి ఇంటికి జీఎస్టీ ప్రతిఫలాలు అందించేందుకు కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి, సీఎం చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, ఎంపీ రెడ్డి ప్రభాకర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ జీఎస్టీ సంస్కరణల అమలుకు సంపూర్ణ మద్దతు తెలియజేసిన కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. సామాన్య ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నిత్యావసర సరుకులలో 47% వస్తువులను జీఎస్టీ నుంచి మినహాయించడం గొప్ప విషయం అన్నారు. నిత్యం ప్రజలు ఉపయోగించే సబ్బు, షాంపూలు, బ్రష్, పేస్ట్, చీపురు, పప్పు, ఉప్పు, పెన్నులు, పెన్సిల్లు వంటి నిత్యావసరాలపై పన్ను మినహాయింపుతో ప్రతి కుటుంబానికి నెలకు 5 వేల నుంచి 20 వేల వరకు పొదుపు అవుతుందని పేర్కొన్నారు. సామాన్య ప్రజలు కూడా దీని అర్థం చేసుకొని ఎన్డీఏ ఆధ్వర్యంలో తమకు జరిగే మేలును వివరించాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటుందన్నారు. ఇంటి నిర్మాణానికి ఇటుక ఇటుక పేర్చినట్లు దేశ ఆర్థిక రంగ బలోపేతానికి సంస్కరణలు అమలు చేస్తున్న నిజమైన నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ అని చెప్పారు. గతంలో 2 లక్షలు ఆదాయం ఉన్నా ఆదాయపన్ను విధించే వారని, కానీ నేడు సంవత్సరానికి 12 లక్షల ఆదాయం ఉన్నా ఇన్కమ్ టాక్స్ లేదన్నారు. సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం పురోగమిస్తోందని, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సారథ్యంలో నెల్లూరు జిల్లా అభివృద్ధిలో ముందుకెళుతుందన్నారు. ఎంపీ సహకారంతో ఇప్పటికే జిల్లాలో పలు ప్రాజెక్టులకు నిధులు సమకూరాలని మరిన్ని ప్రాజెక్టులు తెచ్చేందుకు ఎంపి వేమిరెడ్డి కృషి చేస్తున్నారన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజా సేవ చేస్తూ వందలాది మందికి ట్రై సైకిల్స్ అందించారని, త్వరలోనే విపిఆర్ నేత్ర ద్వారా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించనున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరు కూడా కూటమి ప్రభుత్వానికి తమ మద్దతు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సిద్దు సుబ్బారెడ్డి, ఎల్ సి రమణారెడ్డి, సాయి కృష్ణారెడ్డి, కనకేశ్వరరావు, జాన్ డేవిడ్, ఉడాలి సూర్యనారాయణ, వినయ్, కుక్క ప్రభాకర్, సుభాని, సియోన్, మహిళా నాయకులు శిరీష రెడ్డి, జాన్సీ, భార్గవి, అనుష తదితరులు పాల్గొన్నారు.

టీబి వ్యాధిపై కలత వద్దు: డాక్టర్ షరీనా

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: టీబి వ్యాధిపై ఎవరు కలత చెంద రాదని తిరుపతి జిల్లా గూడూరు ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా అన్నారు. సోమవారం బైండింగ్ హోప్ ట్రస్ట్ నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నిర్మల్ కుమార్ గత ఐదు సంవత్సరాల నుంచి 500 మందికి ప్రతినెల ఒక్కొక్కరికి 1500 రూపాయల విలువైన న్యూట్రిషన్ ఫుడ్ పాకెట్లు అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం ఇచ్చే మందులతో పాటు న్యూట్రిషన్ ఫుడ్ తీసుకుంటే తప్పకుండా వ్యాధి నయమవుతుందన్నారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నిర్మల్ కుమార్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ ఫుడ్ ప్యాకెట్ తో పాటు స్వయం ఉపాధి పథకాలను కూడా అమలు చేస్తున్నామన్నారు. నిరాశ, భయం లేకుండా ప్రభుత్వం ఇచ్చిన మందులు వేసుకుని ఈ న్యూట్రిషన్ తీసుకుంటే త్వరలోనే జబ్బు నయమవుతుందన్నారు. అనంతరం న్యూట్రిషన్ ఫుడ్ పాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేష్మ, ఏవో కమల్ కిరణ్, ఏ. జయ ప్రకాష్, ఏ.సురేందర్ రెడ్డి, ప్రియాంక, క్రాంతి కుమార్, ఆర్. శకుంతల, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

తోపు గుంటలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్

విశాలాంధ్ర-కలువాయి : కుల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సోమవారం తోపుగుంట గ్రామంలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము నిర్వహించారు. ఇందులో ముఖ్యముగా మహిళలకు అన్ని రకాల వ్యాధులకు అనగా రక్తపోటు, మధుమేహము, నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించడం జరిగినది, అదేవిధంగా కంటి పరీక్షలు, క్షయ వ్యాధి పరీక్షలు, బోదకాలు వ్యాధి పరీక్షలు, రక్తహీనత పరీక్షలు మరియు పీఎం జేఏవై రిజిస్ట్రేషన్ మొదలైన కార్యక్రమాలు నిర్వహించిరు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాప నిఖిల్ , వైద్యాధికారులు డాక్టర్ శ్రీధర్, ఎంపీహెచ్ఈఓ అలీం అహమ్మద్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు అంగన్వాడీ సూపర్వైజర్ రాజేశ్వరి ,ఇతర వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్లు-చెక్‌డ్యామ్‌లపై ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సమావేశం

10

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: అసెంబ్లీలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని ప్రత్యేకంగా కలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరిడి - పెర్నాడు - వెనాడు రహదారి పరిస్థితులు చాలా దయనీయంగా ఉన్నాయని, వెంటనే అభివృద్ధి చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని కోరారు. రవాణా సౌకర్యం లేక రైతులు, విద్యార్థులు, సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే, మీజూరు చెక్‌డ్యామ్‌లు నిర్మాణం అత్యవసరమని, ఇవి పూర్తి అయితే సాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని, భూగర్భ జలాలు పెరుగుతాయని, భవిష్యత్ తరాలకు ఇది గొప్ప నీటి వనరుగా నిలుస్తుందని వివరించారు. డిప్యూటీ ముఖ్యమంత్రి ఎమ్మెల్యే ప్రతిపాదనలను సానుకూలంగా స్పందించి, త్వరలోనే సంబంధిత శాఖలకు ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చారు.

తెలుగు రాయపురంలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్

స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ తో ఆడబిడ్డల ఆరోగ్యం పదిలం

విశాలాంధ్ర -కలువాయి : స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా , కలువాయి మండలంలోని తెలుగు రాయపురం గ్రామంలో వైద్యాధికారి విజయ లక్ష్మీ ఆధ్వర్యంలో ఆరోగ్య శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు అన్నిరకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని యం. విజయలక్ష్మి మాట్లాడుతు మహిళల కోసం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించారని తెలిపారు. మహిళలకు చెవి, ముక్కు గొంతు, బిపి, షుగర్ పరీక్షలు చేసి మందులు పంపిణి చేశామన్నారు. అలాగే మహిళలకు స్క్రీనింగ్‌లో భాగంగా రక్త పోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కల్పించారు. అంగన్వాడీల ద్వారా గర్భవతులు, బాలింతలకు, కౌమార బాలికలకు, వయో వృద్దులకు పోషకహారం గురించి అవగాహనా కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు డాక్టర్లు విజయ లక్ష్మీ, రమ్య ,ఆరోగ్య విస్తరణాధికారి బి. బాలకొండయ్య, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన వై. శంకరరావు

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా వై శంకరరావు సోమ వారం బాధ్యతలు స్వీకరించారు. సంత మాగులూరు మండలంలో పరిపాలనా అధికారిగా పని చేస్తూ ప్రభుత్వం కల్పించిన పదోన్నతి లో భాగంగా వలేటివారిపాలెం మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయసిబ్బంది సూపర్నెంట్ నరేంద్ర దేవ్,ఈఓ. పీఆర్డీ నారాయణ రావు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు స్వాగతం పలికి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా నూతన శంకరరావు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర- ముత్తుకూరు: అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటిని వేసిన స్థలాలు ఇవ్వాలని సిపిఐ సర్వేపల్లి నియోజకవర్గం కార్యదర్శి తుంగ ఏడుకొండలు డిమాండ్ చేశారు. సోమ వారం తాసిల్దార్ కార్యాల యం వద్ద అర్హులైన ప్రతి వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని, అలాగే రైతుల భూములు తీసుకుని 18 ఏళ్ళు గడిచిన నేటికీ ప్రాజెక్టు పనులు ప్రారంభించకపోవడంపై సిపిఐ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిలయన్స్ అల్ట్రా మెగా థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు కొరకు కృష్ణపట్నం వద్ద సుమారు 2500 ఎకరాలను తీసుకోవడం జరిగిందన్నారు. అయితే ప్రాజెక్టు భూములు తీసుకుని మూడేళ్లలోపు పనులు ప్రారంభించాల్సి ఉన్న ప్రహరీ గోడ నిర్మించారు తప్ప పనులు చేపట్టకపోవడంతో స్థానికులు ఉపాధి అవకాశాలు కోల్పోయారన్నారు. అలాగే తక్షణం ఈ ప్రాజెక్టు తీసుకున్న భూములలో ఏదో ఒక పరిశ్రమ ఏర్పాటు చేయాలని లేకున్నట్లయితే భూములు తీసుకుని రైతులకు తక్షణం తిరిగి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ స్వప్నకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సచివాలయాల్లో ఇంటి స్థలాలు లేనివారు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముజీబ్ భాష, నాయకులు కాకి వెంకట శేషయ్య, ప్రసాద్ బాబు, విజయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల కష్టాలను గుర్తించి తగిన న్యాయం చేయాలి

- రైతుల సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి: రైతుల కష్టాలను గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని కోరుతూ అసెంబ్లీలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తన గళాన్ని సోమవారం వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం శ్రమించి పంట పండించి అన్నం అందిస్తున్నారని ఆయన వివరించారు. ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో కురిసిన సమృద్ధి వర్షాల కారణంగా అన్ని జలాశయాలు నిండిపోయి రైతాంగం ఉత్సాహంగా పంటలు వేసిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. ఖరీఫ్ సీజన్‌లో దాదాపు లక్ష 80 వేల ఎకరాల్లో పంటలు సాగు జరిగాయని తెలిపారు. గత రబీ సీజన్‌లో లక్ష క్వింటాళ్ల వరి సివిల్ సప్లైస్ శాఖ ద్వారా సిఎంఆర్ కింద ప్రభుత్వం కొనుగోలు చేసిందని గుర్తుచేశారు. అయితే ఈ ఖరీఫ్‌లో పండిన ధాన్యం విషయంలో ఒక్క క్వింటా కూడా కొనుగోలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీని కారణంగా రైతులు దళారులపై ఆధారపడాల్సి వచ్చిందని, ప్రతి క్వింటాకు రూ.583 నష్టం వాటిల్లుతోందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం ఒక్కో పుట్టి ధర రూ.19,725 ఉండగా, రైతులు మార్కెట్‌లో రూ.14,000కే అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని వివరించారు. ఇక అకాల వర్షాల కారణంగా చాలా వరి పంటలు నేలకూలి పోవడంతో రైతులకు మరింత నష్టం వాటిల్లిందని, దళార్లు దీనిని ఆసరాగా చేసుకుని రేట్లు మరింత తగ్గిస్తున్నారని ఎమ్మెల్యే మండి పడ్డారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, సివిల్ సప్లైస్ శాఖ వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కనీసం కొన్ని క్వింటాలైనా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలా చేస్తే దళారుల ఆధిపత్యం తగ్గి రైతులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. రైతాంగం పక్షాన నిలబడే ప్రభుత్వంగా తగిన చర్యలు తీసుకోవాలని, రైతులను ఆదుకునే విధంగా ముందుకు రావాలని ఎమ్మెల్యే సభలో కోరారు.

ఇన్చార్జికి బుర్రాకు

ధన్యవాదాలు తెలిపిన నాయకులు

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు నియోజకవర్గం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అనుబంధ విభాగాలలో వివిధ పదవులు పొందిన జిల్లా నాయకులు ఈరోజు ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను వైఎస్ఆర్సిపి కార్యాలయంలో కలసి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విడుదలైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల జిల్లా వివిధ హోదాలో పదవులు పొందిన నాయకులు జిల్లా ఇంటలెక్చువల్ కార్యనిర్వాహ సభ్యులు చక్కా సింగయ్య, జిల్లా ఆర్టిఐ కార్యనిర్వాహన సభ్యులు తాటికొండ వెంకట్రావు, జిల్లా రైతు విభాగం వైస్ ప్రెసిడెంట్ కట్టా హనుమంతురావు,జిల్లా వికలాంగుల సెక్రటరీ మల్లిబోయిన శివకృష్ణ గార్లు మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా పదవులు అలంకరించిన వారు మాట్లాడుతూ మాకు ఈ పదవి ఇచ్చినందుకు మీకు ధన్యవాదములు తెలుపుతున్నాము పదవిని హోదాగా కాకుండా బాధ్యతగా తీసుకొని మీ నమ్మకమును మేము నిలబెట్టుకుని కందుకూరు నియోజకవర్గం లో వైఎస్సార్సీపి బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తామని. మళ్లీ కందుకూరులో వైఎస్ఆర్సిపి జండా ఎగరవేసే విధంగా పనిచేస్తామని చెప్పారు.

విజయవంతంగా పోషియల్ భారత్ సాక్ష్యం భారత్ కార్యక్రమం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలం 1 సెక్టార్ నందు బంగారక్క పాలెం అంగన్వాడీ కేంద్రం నందు 8 వ రాష్ట్ర సు పోషియల్ భారత్, సాక్ష్యం భారత్ అనే ప్రోగ్రామ్ . సీ.డీపీ ఓ. ఉషా రాణి ఆదేశాల మేరకు సూపర్వైజర్ రుబీనా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ రుబీనా మాట్లా డుతూ గర్భవతి అని తెలిసిన దగ్గర నుండి డెలివరీ అయి ఆరు నెలలు పూర్తి అయ్యేంతవరకు పోషకాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, గర్భవతులు, బాలింతలు,3 సం లోపు పిల్లల తల్లులు, అత్తలు,మామలు,బంగారక్క పాలెం, అమ్మ పాలెం, వలేటివారి పాలెం,కార్యకర్తలు మరియు ఏఎన్ఎం విజయ కుమారి,ఆశాలు, చెన్నమ్మ, వరలక్ష్మి పాల్గొన్నారు

ప్రభుత్వ వైద్య కళాశాలలను

ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వ వద్దు

దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి

విశాలాంధ్ర-కావలి: ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వ వద్దు అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. సోమవారం కావలి పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం వద్ద దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి ఆధ్వర్యంలో నిరసన తెలియచేసి ఆర్డిఓకు వినతిపత్రం అందచేసారు.ఈసందర్భంగా ఎస్ మల్లి మాట్లాడుతూ గత ప్రభుత్వం 8వేల కోట్ల రూపాయిలతో పభుత్వ వైద్యకళాశాలలను నిర్మిస్తే చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఎకరా భూమి 1000 రూపాయిల లెక్కన లీజుకు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అన్నారు. 17 వైద్య కళాశాలల్లో ఎస్‌సి, ఎస్‌టి బిసిలకు సంబంధించి 7వేల సీట్లు సంవత్సరానికి వస్తుంటే బడుగు వర్గాల నోరు కొట్టి కోటి రూపాయిల చొప్పున ఒక్కొక్కటి ప్రైవేటు యాజమాన్యం అమ్ముకోవడానికి ప్రయత్నించడం ప్రైవేటు వ్యక్తులకు దోపిడీకి ప్రైవేటు కళాశాలలను ఇవ్వడం దోపిడీ సుగమం చేయడమే అన్నారు. 7వేల సీట్లు ఎస్‌సి ఎస్‌టిలకు వచ్చే వాటిని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రైవేటు యాజామాన్యానికి అప్పగించి దోపిడీకి ప్రయత్నిస్తుందన్నారు. వైద్య విద్య బడుగు వర్గాలకు లేకుండా చేయడమేనన్నారు. కారు చౌకగా కళాశాలలను రాజకీయ నాయకులకు అప్పగించి బడుగు విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఉద్యమంలో భాగంగా నిరసన తెలియచేసామని చెప్పారు. ఈకార్యక్రమంలో బాపట్ల సత్యవతమ్మ, యానాది సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జరుగుమల్లి విజయరత్నం, ఎంఆర్‌పిఎస్ నాయకులుచౌటూరి లక్ష్మయ్య, జెడ్డా వాసు, ముక్కుమోహన్‌రావు, లక్ష్మి నర్సు, పాల్గొన్నారు.

తెలుగు గంగ కాలవలో యువకుడికి గల్లంతు

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలంలోని కేశమనేనిపల్లి గ్రామానికి చెందిన చలకచర్ల శ్రీను (28) కూలీ పనులు చేసుకుని నీరు తాగేదానికి కాలువ లోకి దిగగా ప్రమాదవశాత్తు జారిపడి గల్లంత యినట్లు స్థానికులు చెబుతున్నారు. శ్రీనుకు పెళ్లయి ముగ్గురు పిల్లలు ఉన్నారు.

పంచామృతాలతో అమ్మవారికి అభిషేకం

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు కోదండ రామాపురం దేవాంగుల వీధిలో వెలసి ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారికి ఈరోజు ఆదివారం మహాలయ అమావాస్య సంద ర్భంగా ముందుగా గణపతి పూజ స్వస్తి పుణ్యాహవాచనం పంచామృతాలతో అమ్మవారికి అభిషేకం ఆంజనేయ స్వామి వారికి జెండా పూజలు నిర్వహించారు. దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు విశేషమైన అలంకారంలో భక్తులందరికీ పోలేరమ్మ అమ్మవారు దర్శనం ఇస్తుంది అని పోలేరమ్మ ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. ఆలయ అర్చకులు శ్రీనివాసులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.

శ్రీ సంస్కృతి స్కూల్లో దసరా వేడుకలు

విశాలాంధ్ర- కందుకూరు : కందుకూరు పట్టణం గుర్రం వారి పాలెం లోని శ్రీ సంస్కృతి స్కూల్లో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు అమ్మవారి వివిధ రూపాలలో ప్రదర్శన నిర్వహించి అమ్మవారి విగ్రహానికి పూజలు చేశారు. తరువాత విద్యార్థులు మహిషాసురుని సంహారం విద్యార్థులను ఎంతగానో అలరించింది. ఈ సందర్భంగా సోషల్ టీచర్ నరసింహారావు దసరా విశేషాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొంకా చంద్రశేఖర్ మాట్లాడుతూ దుర్గాదేవి మహిషాసురుడితో తొమ్మిది రోజులు యుద్ధం చేసి పదవ రోజున చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకుంటారని తెలియజేసి విద్యార్థు లకు తల్లిదండ్రులకు దసరా శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్, వైస్ ప్రిన్సిపాల్, అకడమిక కో ఆర్డినేటర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు, తల్లిదండ్రులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

వివిధ ప్రమాదాలలో ఇద్దరు జిల్లావాసులు మృతి

విశాలాంధ్ర-కావలి: కావలి మండలం ముసునూరు గ్రామంలోని బ్రహ్మంగారిగుడి దగ్గర బాడుగ ఇల్లు తీసుకుని కాపురం ఉంటున్నట్లు, దేవమని ఇళ్లకు సంబర్ల వేసే పనులు చేసుకుని జీవిస్తున్నట్లు,వారికి ఇద్దరు పిల్లలు సంతానము అయినట్లు, మధ్యాహ్నం దేవమని అతని స్నేహితులైన నవీన్, ఆంజనేయులు కలిసి తుమ్మలపెంట సముద్రం బీచ్ వద్దకు వెళ్ళి బాగా తాగినట్లు, తిరిగి ఇంటికి వస్తూ మన్నంగిదిన్నె దగ్గర మోటార్ సైకిల్ పై నుండి పడిపోయినట్లు, దేవమనిని స్నేహితులిద్దరూ ఇంటికి తీసుకుని వచ్చినట్లు, దేవమనికి తెల్లవారి 5.30 గంటలకు గురక ఎక్కువ అయ్యి, ఫిట్స్ లాగా రాగా దేవమని బార్య శ్రీవర్షిణి స్నేహితులకు ఫోన్ చేయగా వారు రాగా వారితో కలిసి దేవమనిని శ్రీవర్షిణి కావలి గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళగా డాక్టర్ పరిశీలించి మృతుడి తల్లి కొల్లిబోయిన లక్ష్మమ్మ రిపోర్ట్ ఇచ్చారు. కావలి రూరల్ ఎస్ ఐ తిరుమలరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విజయ డెయిరీ డైరెక్టర్‌గా నాగేశ్వరమ్మ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు విజయ డెయిరీ డైరెక్టర్ గా కొడవలూరు మండలం రేగడిచెలికకు చెందిన గుర్రం నాగేశ్వరమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన పోటీలో ప్రత్యర్థులు బరిలో లేకపోవడంతో నాగేశ్వరమ్మ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ఈ సందర్భంగా నాగేశ్వరమ్మ మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతమ్మ ఆధ్వర్యంలో విజయా డెయిరీ డైరెక్టర్‌గా మంచి సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రశాంతమ్మ ఆధ్వర్యంలో పనిచేయడం ఆనందంగా ఉందని, పాడి రైతులకు మేలు చేసేలా పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

గిరిజనుల సంక్షేమం కోసం

యానాది కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయండి

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ లో ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేసి గిరిజనుల జీవితాల్లో వెలుగు నింపింది సీఎం చంద్రబాబు స్వాతంత్రం వచ్చిన 7 దశాబ్దాల తర్వాత కూడా గిరిజనులలో వెనకపాటుతనం చూస్తుంటే బాధేస్తుంది. అడవులు, పర్వతాల్లో ఉన్న గిరిజన తండాలనే కాకుండా మైదాన ప్రాంతాల్లో ఉండే గిరిజన గ్రామాలను కూడా షెడ్యూల్ గ్రామాలుగా గుర్తిస్తే ఇటు రాష్ట్ర అటు కేంద్ర నిధులతో గిరిజన కాలనీలు అభివృధికి నోచుకుంటాయన్నారు ఎమ్మెల్యేవేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. గిరిజనుల వెనకబాటుతనంపై ఎమ్మెల్యే శాసనసభలో మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో యువగళంగిరిజనుల సంక్షేమం కోసం యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేయండని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ఆంధ్రప్రదేశ్ లో ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేసి గిరిజనుల జీవితాల్లో వెలుగు నింపింది సీఎం చంద్రబాబు స్వాతంత్రం వచ్చిన 7 దశాబ్దాల తర్వాత కూడా గిరిజనులలో వెనకపాటుతనం చూస్తుంటే బాధేస్తుంది. అడవులు, పర్వతాల్లో ఉన్న గిరిజన తండాలనే కాకుండా మైదాన ప్రాంతాల్లో ఉండే గిరిజన గ్రామాలను కూడా షెడ్యూల్ గ్రామాలుగా గుర్తిస్తే ఇటు రాష్ట్ర అటు కేంద్ర నిధులతో గిరిజన కాలనీలు అభివృధికి నోచుకుంటాయన్నారు ఎమ్మెల్యేవేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. గిరిజనుల వెనకబాటుతనంపై ఎమ్మెల్యే శాసనసభలో మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రి నారా లోకేష్ గిరిజనులకు యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని గుర్తు చేశారు. అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావుని ఆరాధ్య దైవంగా అభిమానించే నెల్లూరు జిల్లా యానాదులు తెలుగుదేశం పార్టీకి వీరాభిమానులన్నారు. నాడు అన్న ఎన్టీఆర్ నుంచి నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వరకు గిరిజనలను ఆదుకున్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశమే అన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా గిరిజ కాలనీలు, లంబాడి తండాలు, చెంచు గుడ్యాలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యా, వైద్యం అందించడమే కాకుండా గిరి పుత్రులు ఆర్థికంగా ఎదగడం కోసం అనేక ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. నేటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోజుల్లో కూడా గిరిజనులలో దాదాపు 80 శాతానికి పైగా నిరక్షరాస్యులుగా ఉండడం బాధాకరమన్నారు. 2011 లెక్కల ప్రకారం కోవూరు నియోజక వర్గ పరిధిలో 138 గిరిజన గ్రామాలుంటే దాదాపు 45 వేల మంది జనాభా ఉన్నారని మైదాన ప్రాంత గిరిజన గ్రామాలను షెడ్యూల్ గ్రామాలుగా ప్రకటిస్తే అత్యంత వెనకబడి ఉన్న యానాదుల జీవన ప్రమాణాలు పెంచవచ్చన్నారు. యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే సీనియర్ ఐఏఎస్ అధికారుల పర్యవేక్షణలో గిరిజనులకు మెరుగైన, విద్య, వైద్యం,ఉపాధి అవకాశాలు కల్పించడానికి వీలవుతుందన్నారు. కోవూరు నియోజకవర్గంలో గిరిజన గురుకుల పాఠశాలలు ఉన్నప్పటికీ ప్రత్యేక ఇంటర్మీడియట్ డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు. పాదయాత్ర సందర్భంగా మంత్రి నారా లోకేష్ గిరిజనులకు యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని గుర్తు చేశారు. అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావుని ఆరాధ్య దైవంగా అభిమానించే నెల్లూరు జిల్లా యానాదులు తెలుగుదేశం పార్టీకి వీరాభిమానులన్నారు. నాడు అన్న ఎన్టీఆర్ నుంచి నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వరకు గిరిజనలను ఆదుకున్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశమే అన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా గిరిజ కాలనీలు, లంబాడి తండాలు, చెంచు గుడ్యాలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యా, వైద్యం అందించడమే కాకుండా గిరి పుత్రులు ఆర్థికంగా ఎదగడం కోసం అనేక ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. నేటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోజుల్లో కూడా గిరిజనులలో దాదాపు 80 శాతానికి పైగా నిరక్షరాస్యులుగా ఉండడం బాధాకరమన్నారు. 2011 లెక్కల ప్రకారం కోవూరు నియోజక వర్గ పరిధిలో 138 గిరిజన గ్రామాలుంటే దాదాపు 45 వేల మంది జనాభా ఉన్నారని మైదాన ప్రాంత గిరిజన గ్రామాలను షెడ్యూల్ గ్రామాలుగా ప్రకటిస్తే అత్యంత వెనకబడి ఉన్న యానాదుల జీవన ప్రమాణాలు పెంచవచ్చన్నారు. యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే సీనియర్ ఐఏఎస్ అధికారుల పర్యవేక్షణలో గిరిజనులకు మెరుగైన, విద్య, వైద్యం,ఉపాధి అవకాశాలు కల్పించడానికి వీలవుతుందన్నారు. కోవూరు నియోజకవర్గంలో గిరిజన గురుకుల పాఠశాలలు ఉన్నప్పటికీ ప్రత్యేక ఇంటర్మీడియట్ , డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

విశాలాంధ్ర-కందుకూరు : మట్టి పాదం పుస్తకం రచయిత్రి జి. ఈశ్వరిభూషణంకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావటం అభినందనీయం అని ఎన్ జె. విద్యాసాగర్ అన్నారు. ఆదివారం రాత్రి పూలే, అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో కందుకూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కామ్రేడ్ దన్నాసి మాల్యాద్రి అధ్యక్షతన అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన భాస పత్రిక సంపా దకులు విద్యాసాగర్, పీసీ పల్లి ఎంఈఓలు జి. సంజీవి, ఆర్. శ్రీనివాసులు, కందుకూరు ఎంఈఓ మానేపల్లి నాగ కుమార్ శర్మ,, కూనం సుబ్బారెడ్డి, కావలి ఎంఈఓ బండి గోవిందయ్య లు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, గురజాడ అప్పారావు చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యాసాగర్ మాట్లా డుతూ మారుమూల పల్లెటూరు శాఖవరం పేద కుటుంబంలో పుట్టి డా. బీ.ఆర్. అంబేద్కర్ ఆలోచన విధానంలో బోధించు అనే నినా దాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమములో ఎందరో పేద విద్యార్థులకు విద్యను అందించి ఉన్నత విద్యా వంతులుగా తీర్చిదిద్దిన మట్టిలో ఆణి ముత్యం ఈశ్వరిభూషణంని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యా యిని అవార్డు వెతుక్కుంటూ రావటం చాలా అభినందనీయం అని కొనియాడారు. కందుకూరు ఎంఈఓ మానేపల్లి నాగకుమార్ శర్మ మాట్లాడుతూ ఈశ్వరి భూషణం వృత్తి పట్ల అంకితభావంతో పని చేస్తూ సాహిత్యంలో కూడా రాణిస్తున్నారని, పుస్తకాలు చదివితేనే పుస్తకం వ్రాయగలమన్నారు. కూనం సుబ్బారెడ్డి మాట్లాడుతూ పేద పిల్లలకు సహాయం చేస్తూ విద్యలో ప్రోత్సాహం అందించడం ద్వారా ఎంతోమంది విద్యార్థులు ఉన్నత భవిష్యత్తుకు ఈశ్వరి భూషణం బాటలు వేశారని కొనియాడారు.పిసీ పల్లి సంజీవి మాట్లాడుతూ పేద పిల్లల చదువులు కోసం ఎంతోమంది దాతల సహకారంతో ప్రోత్సహించడం కోసం ఈశ్వరీభూషణం ఎంతో కృషి చేశారని తెలిపారు.ఎంఈఓ ఆర్. శ్రీనివాసులు మాట్లాడుతూ దాతల సహకారం, తల్లిదండ్రులతో మమేకం అవడం, పేద విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేయడం ద్వారా డ్రాప్ అవుట్స్ తగ్గించి పాఠశాలను అభివృద్ధి కోసం ఈశ్వరి భూషణం కృషి చేశారన్నారు. కావలి ఎంఈఓ బండి గోవిందయ్య మాట్లాడుతూ ఈశ్వరీభూషణం సేవలను కొనియాడారు. పూలే,అంబేద్కర్ ఆలోచన వేదిక నాయకులు మద్దిరాల మాధవరావు. ఎం. బుద్ధకోటి ,గడ్డం వెంకట్రావు, డి. చార్వాక , ఉపాధ్యాయులు కరేటి వెంకటేశ్వర్లు, శ్యామ్ తదితరులు తదితరులు పాల్గొని అభినందనలు తెలియ జేశారు. అనంతరం ఈశ్వరి భూషణం దంపతులను పూలమాలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యా యులు, బంధుమిత్రులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు .